


బలివాడ కాంతారావు

# మధుమాసం

విశ్వనాథ్ పేరు ప్రఖ్యాతులకు కారణాలెన్నయినా ఉండవచ్చుగానీ, అందరూ ఒకేసారి చెప్పగలిగేది వాళ్ళ ఆదర్శ దాంపత్యం. ఎదుటి వాళ్ళకు కొట్టవచ్చినట్లు కనబడేది ఏమంటే...

ఇద్దరూ ఒకే త్రోవలో నడుస్తారు.

ఒకేభాష అర్థమయ్యేటట్లు స్పష్టంగా మాట్లాడుతారు.

ఒకే పరిస్థితిని ఇద్దరూ ఒకేలా అవగాహన చేసుకుంటారు.

ఇద్దరి మధ్య 'అవును' అన్న మాటేగానీ 'కాదూ' అన్నది లేదు.

నిజానికి వాళ్ళిద్దరిదీ ఒకే హృదయం.

అందుకే వాళ్ళ పదేళ్ళ దాంపత్య జీవితంలో అలజడి లేదు. అన్యోన్యానురాగంతో బరువెక్కిపోయారు. ఆ శాంతి సౌఖ్యాలను అనుభవిస్తూ, అనుకోకుండానే ఆచార్య పీఠాన్ని అలంకరించుకుని, అడగని వాళ్ళకుకూడా సలహా ఇస్తున్నారు. ఆదర్శ దాంపత్యం గురించి అంతా తెలిసినట్లు మాట్లాడుతున్నారు. ఎవరొస్తారు, ఏ ఉపన్యాసం దంచుతాం అన్న ఉబలాటం ఉన్న రోజుల్లో పొరుగున కట్టిన కొత్త ఇంట్లో ఒక కొత్త జంట దిగారు. ఆ జంటను గుర్తించింది తొలిసారి ఇంట్లో పనిపిల్ల.

పొరుగున అంత పెద్ద ఇంట్లో ఇద్దరే ఇద్దరు.

మొగుడు మధుపం రంగులో ఉన్నాడు.

ఆమె పొంగిన తేనెలా ఒలికి పోతోంది.

కళ్ళలోతులకు వెన్నెల్లోవెలుగులా కురిపిస్తోంది.

ఈ పొరుగు జాగా ఉండే— వీళ్ళకు మొదటి నుంచీ ఇంతో అంతో తలనొప్పి, చెవిపోటో, కళ్ళమంటో ఇస్తూనే ఉంది. ఖాళీ స్థలాన్ని అత్తవారిచ్చిన కట్నంతో కొనేద్దామనుకుంటే ఆ ముసలిపీనుగ అమ్మనన్నాడు. అసలు వాడికి ఒకే కూతురు. ఒక ఇల్లు అప్పుడే ఉంది. పుత్ర సంతానం లేనివాడి కెందుకీ ఉబలాట? ఖాళీజాగా ఉచ్చల దొడ్డిగా మారి, తరవాత ముక్కు మూయించిన పాయిఖానా అయింది. కొన్నాళ్ళకు అక్కడే నాలుగు పాకలు లేచి వాళ్ళలో వాళ్ళకు పోట్లాటలు కావుగానీ, ఆ రంకూ బొంకూ వినలేక చెవులు మూసుకునేవారు. ఆ అల్లుడన్నవాడు నానా యాతన పడి పాకలను ఎత్తించి అంత పెద్ద ఇల్లు కట్టించి తను దిగకుండా అద్దెకు ఆశపడ్డాడు. తన ఇల్లే అనుకుంటే అది అందానికి పోటీ పడుతోంది. ఇప్పుడు ఆ ఇంట్లో— ఆ చక్కని చుక్క, వయ్యారి భామ— ఎప్పుడూ ముందు బాల్కనీలో మాక్సీతో ముందుకు వంగి నిల్చుంటే త్రోవ పోయేవాళ్ళు ఆగి మరీ చూస్తున్నారు.

తన భార్య వేణి తొలిసారి రెండు ఇళ్ళకూ మధ్య అడ్డంగా బట్టలు ఆరవేయటంతో, విశ్వనాథ్‌కి కాస్త చూడవలసిందీతెలుసుకోవలసిందీ పొరుగింట్లో ఏదో ఉందనిపించింది. ఆ అమ్మాయి పేరేంటో, ఎక్కడ పుట్టిందో, ఎవరింట మెసలిందో, ఎన్ని దేశాలు తిరిగిందోగానీ పచ్చని మైదానంలా ఉంది. ఆ మైదానం నించి సాయంకాలం వీచే చల్లని గాలిలా ఉన్నాయా ఊపులు. ఆ మైదానం మధ్య నున్న పూలమొక్క వసంతంలో విరబూసిన పూలగుత్తిలా ఉంది. ఆ పువ్వుకు వాసన ఉంది.

ఏ పారిస్ సెంటో గానీ ఆ ఇంటి వాసన ఈ ఇంటికి కూడా వస్తోంది. ఇద్దరూ కలిసి జలకాలాడడానికి సరిపడ్డ బాత్ టబ్ వాడుతున్నట్లు పోల్చుకోవచ్చు. టేపు వాగుతుంటే ఇద్దరి గొంతుకలుకూడా కలుస్తున్నాయి. వీటన్నిటికీ పరవశంచెందేవాళ్ళు అనుభవిస్తున్న జంటే కాదు. ఈ ఇంట్లో బాగా తిని, పని చెయ్యటం వలన, శరీరంలో సరైన కోణాలను సృష్టించుకున్న పనిపిల్ల పార్వతి దృష్టి అటువేపే. పొగడ్తలు ఆ జంట గురించే.

ఎన్నడూలేనిది వేణి విసుగు పడుతోంది. ఇది ఏ దేశం? ఇక్కడ సంప్రదాయం, మర్యాద, మాటల తీరు వేరు. ప్రేమకు గోప్యం ఉండాలి. బట్టబయలైతే డేంజరే. ఈమె లెక్చరు ఆ కొత్త అమ్మాయికి వినపడలేదు. భార్యలో కాస్తో కూస్తో మార్పు తెచ్చిన ఈ యువతి ఎలా ఉంటుంది చెప్మా అని ఎదురెదురుగా నున్న ఈ ఇంటి కిటికీ నించి ఆ ఇంటి కిటికీలోనికి నిదానించి చూస్తే ఏం చూశాడు? ఆమె మొగుణ్ణి ముద్దుపెట్టుకొని ఆ విశాల నేత్రాలను మొగ్గలా మార్చడం చూశాడు. ఇదీ తన్మయత్వం అంటే! ఆడది తన్మయత్వం చెందకపోతే, మగాడికి ప్రేమ, జీవితం, బతుకు అంతా చప్పగా ఉంటుంది. తను పెళ్ళికాక ముందు ఇంగ్లండ్, అమెరికా నుంచి వస్తుండిన మేగజైన్లు చూసి జీవితం ఎలా సాగాలనుకున్నాడో వీళ్ళ జీవితం అలాగే ఉంది. పొరుగిల్లు తెరచాప ఎత్తిన నావలా కదులుతోంది. సాగుతున్న ప్రణయాన్ని నావ నడిపేవాడు తెరచాప చాటు నుండి క్రీగంటగా చూస్తున్నట్లు తనూ చూస్తున్నాడు.

విశ్వనాద్ బాత్‌రూమ్ కిటికీ నుంచి కనులకు గోప్యం, మనసుకు బెదురు లేకుండా కళ్ళు చిల్లులుదేరినట్లు చూస్తున్నాడు. ఒకోసారి ఆమెను చూసి కాశ్మీరు ఆపిలు పండులా, చండీఘడ్ గులాబిలా, అల్వార్ కోవాలా ఉందని అనుకున్నాడు. ఇవన్నీ పాత బాణీ వర్ణనలు. తనకే నచ్చలేదు. ఒకసారి ఆమె బాహాటంగా అందాన్ని వదిలేసి పరుపుమీద దొర్లుతుంటే సత్యం, శివం, సుందరం సినిమాలో కలల దృశ్యం జ్ఞప్తికి వచ్చింది. ఈ అమ్మాయి పేరు జీనత్

్ కాకపోవచ్చు. కానీ ....

ఈమే నిజం!
ఈమే ప్రేమ!
ఈమే అందం!

ఈమె మొగుడు నల్లనివాడు. పద్మనయనాలు లేని ు. ఎవడోగానీ వీడు తనలా డబ్బుకు పెళ్ళాడ ు. అందానికి ప్రేమహారం వేసి నిజాన్ని అనుభ తో అందుకున్నాడు. ఎంత అదృష్టవంతుడు! అదృష్టాన్ని తన నిర్ణయంతోనే అర్జించుకున్నాడు. స్త్రీకి సింగారమని వేణిని ఆ రోజుల్లో పాగ ంచుతోనైనా కాకుండా, నల్లగుడ్డతోనే బురఖా ాడు. వెయ్యేళ్ళనాటి సాంఘిక పరిస్థితులలో తయారైన గుణవతి గుణగణాల మూసలో ఈనాటి పరిస్థితులలో కూడా పెళ్ళాం సరిపడాలని కాంక్షిం చాడు. అందుకే పెళ్ళాం ఐసులో పెట్టిన బీర్ బాటిల్‌లా నెమ్మదైపోయింది. ఒక పెగ్ స్కాచ్ విస్కీ ఇచ్చే కిక్ ఒక బాటిల్ బీర్ ఇస్తుందా? పొరుగున పందెపు గుర్రం. తెల్లగుర్రం, తెల్లైన గుర్రం, చలాకీగుర్రం. ఆమెదే కదలే అందం, కదిలించే అందం. లదే— అందుకే అసలైన, పిసలైన అందం!

వేణికి అసూయ అల్లుకున్నట్లుంది. "చూస్తుం డండి. పట్టపగలే రౌడీ వెధవలు వాళ్ళ ఇంటిమీద రాళ్ళు రువ్వుతారు. మల్లెదండలైనా విసురుతారు. తప్పదు."


## నూతన సంవత్సర శుభాకాంక్షలతో..

**కావిలిపాటి విజయలక్ష్మి**
ప్రొద్దు మలుపు .......... 10.00
పెంపుడు కొడుకు ........ 8.00
అపశృతులు .......... 8.00

**మల్లాది వెంకట కృష్ణమూర్తి**
సముద్రపు దొంగలు ..... 7.00
దురదృష్టవంతులు ....... 7.00

**రాచకొండ శ్రీదేవి**
ప్రేమ మందిరం ....... 8.00

**వాసిరెడ్డి సీతాదేవి**
నింగి నుండి నేలకు ..... 11.00

**మాలతీ చందూర్**
గోపవనిత .......... 11.00
మంకెనపువ్వు ....... 11.00

**పోటిబండ్ల విజయలక్ష్మి**
రాగతరంగిణి .......... 10.00

**జంపాల నాగశిరోమణి**
విక్టోరియ ........... 8.00

**కావిలిపాటి విజయలక్ష్మి**
అగ్రహారం ........ 8.00
జీవనసంధ్య ....... 6.00
చాకులాంటి వేళ్ళు ..... 7.50

**పోలంరాజు శారదాదేవి**
స్వప్న సౌధం ....... 6.00

**అట్లూరి పూజరా**
మసాల విష్ణుమూర్తి ... 9.00

**నండూరి సుశీలాదేవి**
చిగురాకులు ....... 6.00
శ్రావణ మేఘాలు ..... 6.00

**మల్లాది వెంకట కృష్ణమూర్తి**
ఒకటీ ఒంటరి అంకె ... 6.00
పారిపోయిన ఖైదీలు ... 6.00
పడమటి సంధ్యారాగం ... 8.00

**జంపాల నాగశిరోమణి**
సుడిగాలి ........... 12.50

**రాచకొండ శ్రీదేవి**
మాణిక్యవీణ ....... 10.00
సందడి ........ 12.50

**బొమ్మ హేమాదేవి**
నవరసాలు ....... 7.50
లవ్ స్టోరీ ....... 6.00



## డీలక్స్ పబ్లికేషన్స్
ఏలూరు రోడ్ • విజయవాడ-520 002


ఇదేదీ జరగలేదు. ఆ జంటకు మధుమాసం నిత్య సత్యంలా ఉంది. తనకో? పెళ్ళాం ప్రక్క నున్నా పువ్వు కావడం లేదు. వీళ్ళ జీవితంలో మధు మాసం వచ్చినప్పుడు ఆహ్వానించలేదు. మళ్ళీ రావని ఒట్టు వేసుకుని వెళ్ళిపోయిందేమో? పది అడుగుల ఆవల పడక గదిలో ఉన్న పరాయివాడి పెళ్ళామే లతని కళ్ళకు నిత్యం పువ్వులాకదుల్తూంది. మనసులో మన్మథ తాపాన్ని సృష్టిస్తూంది. ఆ తాప ఫలితాన్ని వేణి అదృష్టవంతురాలు కాబట్టి, తన మహిమే లని దక్కించుకుంటోంది.

విశ్వనాథ్ వారం రోజుల్లో ఒక విషయం సిద్ధాం తీకరించాడు. ఆడదానికి మొదటి వలపు పిచేటప్పుడు ఒక్కసారే మధుమాసం వస్తుందట. తరవాత గింజా కున్నా రాదట! మగవాడికి అలాంటి ఆడవాళ్ళు తారస పడినప్పుడల్లా మధుమాసాలు వస్తూనే ఉంటాయట! అందుకే పొరుగు యువతి ముక్కు, నడుము, ఒళ్ళు, కళ్ళు అన్నీ నిత్యం వూహించుకుంటున్నాడు. ఆ వూహ లనే కలలుగా కంటూ, ఇక కలవరించే పరిస్థితి వస్తుం దన్న సమయంలో ఒక అనుకోని సంఘటన హటా త్తుగా జరిగిపోయింది. ఇంట్లో పనిమనిషి పార్వతి పరారయి పోయింది. గతిలేనిది. పదేళ్ళ వయసునించీ వీళ్ళ పంచన చేరింది. పరాపుర్సకు వచ్చిన వాళ్ళతో

"అది కట్టిన బట్ట, తలకి నూనె, వాసనసబ్బు, ముఖానికి పౌడరు— ఇవన్నీ ఇచ్చి స్వంతపిల్లను చూసి నట్లు చూశాను. విశ్వాసం లేనిది" అని వేణి వాపో యింది.

"ఆవెందు కిచ్చారు?"

"ఇలా బాగా తిని కొవ్వెక్కుతుందని అనుకోలేదు. బజారులో పడింది. ఎన్ని వికారపుచూపులు పడ్తాయో! ఎన్ని గోళ్ళు దక్కిస్తాయో! చూడండి. ఆగండి. పొద్దై పోయి 'దేహి' అని నా ఇంటికి వస్తుంది."

ఇంత అన్న వేణి, ఇంత అట్టహాసం చేసిన వేణి ఇకో పనిమనిషిని కుదుర్చుకోలేక, అలవాటు తప్పిన పని చేసుకోలేక బాధపడుతున్న ఈ ఇల్లాలు కనీసం ఆ పనిమనిషి ఎందుకు పరారైందని ఆలో చించనే లేదు. ఒకరి ప్రవర్తన మీద నిఘా ఉంచడం గానీ, ఒకరి పోకడను ఖండించడం గానీ, ఎదుటివారి నడతను విమర్శించడం గానీ ఇంతవరకు అలవాటు చేసుకోని ఈ గృహిణి ఆత్మ విమర్శ అన్నది ఉన్నదని కూడా తెలుసుకోలేక పోయింది.

వీళ్ళది అదృష్టమైన జంట. వయసు వచ్చినా అనురాగం పెంచుకుంటున్న జోడీ. మస్మకం ఒకరి మీద ఒకరికి కౌగిలిలా పట్టుకుంటోంది గానీ, విడి పడలేదు. అందుకే నవ్వుతూ, మూలుగుతూ పని చేసుకుంటున్నా భయాన్ని కాపాడుకుంటోంది. తను పరువు తీయడానికే పార్వతి పొరుగింట్లో పని మనిషిగా చేరిందని ఇద్దరికీ వినపడేలా విసవిసలాడింది.

"చూడండి. అది ఎంత పెంకెతనమో? డబ్బు ఆశ చూపించి నా పనిమనిషిని గాలంవేసి లాగేసింది."

"వాళ్ళను గురించి పార్వతి పాడుతుందేదికదా!" ఎన్నాళ్ళకు ఒక అభిప్రాయం వెలిబుచ్చాడు విశ్వనాథ్!

"ఏముంది? అంతా బయలు"

ఆ మరుపటి రోజు విశ్వనాథ్ వస్తుంటే బాల్క నీలో ఆ జంట తనవేపు చూసి ఏదో మాట్లాడు

కుంటూ నవ్వుకుంటున్నారు. ఆ అమ్మాయి మరీ విరగబడి ఒళ్ళూ, పళ్ళూ అంతా చూపించి, కదిలించి మరీ నవ్వుతోంది.

ఏ ఏటికలా సన్నివేశంలో ఆ పార్వతి ఆమె సానుభూతి పొందాలని అనుకునేవిధంగా చెప్పేసి ఉంటుంది. ఈవిడ మధుమాసం సమాప్తమయ్యే సరికి పార్వతి జీవితంలో మొదలవుతుంది. అప్పుడు ఆ పిల్లని కృష్ణుడు ఆ తెల్లని గుర్రంవేపు మొగ్గు చూపిస్తాడు. పోనీ ఆ రోజుతో ఆ నవ్వు సరి అనుకుంటే, మరుసటి రోజు ఒక్కర్తే నిల్చొని నిదానంగా వేళాకోళం చూస్తూ నవ్వుతోంది.

పార్వతి తప్పక చెప్పేసి ఉంటుంది. ఈ మాట ఆ నోటా ఈ నోటా ప్రాకి వేణి చెవిలో కూడా పడుతుంది. వేణి నిలదీసి అడిగే ముందే చెప్పేయను కున్నాడు.

“వేణీ! తప్పునాదికాదు. నీది. ఆవేళ నువ్వు పేరంటానికి వెళ్ళావు. పొరుగావిడ శృంగారం కిటికీ నుంచి కనిపించింది. ఆ దృశ్యం అణచిపెట్టిన కోరికలకు ఒక కిక్ ఇచ్చింది. ఆనకట్ట తెగిపోయింది. ప్రవాహం పార్వతిని చుట్టుముట్టి ఉక్కిరి బిక్కిరి చేసింది. ఆ గోళ్ళ నూర్కులు నావే.”

చేసిన పాడు పని కవిత్వ ధోరణిలో చెప్తే అందంగా ఉంటుందనుకున్నాడు. పేరున్న పెద్దల అన్యాయాలు ఒక్క పెద్దవాళ్ళ కృష్ణకే పోతాయని తనకు తెలుసు. వాణి నమ్మదు. “నా మొగుడు చేజిక్కలేదని ఆ ముండ అలాంటి నిందలు వేస్తోం”దని అంటుంది. వేణికి తనంటే అంత నమ్మకం, విశ్వాసం. అందుకే బయట పడిపోలేదు.

ఇదివరలా ఆ పొరుగు యువతి వేపు చూడాలని మనసున్నా, కాస్త పక్క బెదురుగా ఉంది. ఏమైనా అలవాటుపడ్డ అలవాటును అంత వేగిరం వదలలేక పోయాడు. పొంచి చూస్తున్నాడు. వింటున్నాడు. అప్పుడప్పుడూ ఈ కొత్త జంట వాదించుకోవడం వింటున్నాడు. విసుర్లు విసురుకోవడం కూడా కద్దు. కిందా మీదా పడుతున్నారు. ఇద్దరి మధ్యా ఇంకో మొగ్గ విడివడుతోంది. అదే కారణం అనుకున్నాడు. ఇక ఓరోజున మొగుడు టాటా చెప్పకుండానే వెళ్ళిపోయాడు. ఆవిడ వసారామీద పడి ఏడ్చిన ఏడుపు వినిపించింది. బావుంది, బలేవుంది అనుకున్నాడు విశ్వనాథ్. ఈ అందమైన పక్షికి రెక్కలు రాలుతున్నాయ్. ఈ పువ్వు వాడిపోతోంది అనుకుని మళ్ళీ ఎందుకో ఇంకా చైత్రమాసం ఉంది అని, ఈ మాసంలో ఇంకా వసంత విలాసం, కొత్త చిగుళ్ళు, చిగుళ్ళు తిన్న కోయిల గానం, వేపపువ్వు చేదుకు మామిడి వగరు చేరి, బెల్లం తీపితో కృష్ణ పుట్టిస్తుంది కదా... ఈమె పసరాని చిన్నెలన్నీ నవ్వ జాజులే. సాయంత్రపు వర్షపు జల్లులకు తూర్పున పొడిచిన ఈ హరివిల్లు రాత్రయ్యే సరికి వెన్నెలను వెదజల్లే పుష్పంగా మారింది. విచిత్రం!

తన పూహ నిజమని తరవాత అనుకున్నాడు. మళ్ళీ గిలిగింతలు— కౌగిలింతలు, కూనిరాగం, కులుకు పలుకులు—కాలు కదిపిన వసంతం వెనుదిరిగి వచ్చింది. ఈ పువ్వు ఇప్పుడప్పుడే వాడలేదు. పోనీ కాగితం పువ్వంటే అది కాదే కాదు. నిత్యం పూసే పువ్వులా




ఉంది. అలా ఎలా ఉండగలుగుతోందో? ఆ రహస్యం ఏమిటో ఆ జంట ఇద్దరి మధ్యలోనే దాచుకున్నట్లున్నారు. ఇద్దరి మధ్య రహస్యం దేవుని రహస్యం. ఇంకొకరికి తెలిస్తే అది అందరి రహస్యం అయిపోతుందట.

ఈ యువతిని ఎలా కలుసుకోవటం? ప్రక్కనే ఉన్నా మాటాడని పరిస్థితి అయిపోయింది. ఆ రహస్యం తెలుసుకుంటే మళ్ళీ వేణి జీవితంలో ఒకప్పుడు చేతులారా జారవిడిచిన మధుమాసాన్ని మళ్ళీ రప్పించగలడేమో?

పెళ్ళి అయిన తొలి ఏడాదినుంచీ వీళ్ళు ఆనవాయితీ ప్రకారం పెళ్ళిరోజు జరుపుతుంటారు. ఈ ఏడాదీ మిత్రులను పిలిచారు. పిలవకపోయినా పద్దు మణిగాక పొరుగు జంట “రావచ్చా?” అని లోపలకు చొచ్చుకొని వచ్చారు. విశ్వనాథ్ పార్వతి బయట నిల్చుంటం చూశాడు. వీళ్ళెందుకో గొడవ చెయ్యడానికే వచ్చారనుకున్నాడు. మర్యాదకు కూర్చోబెట్టి లోపలికి వెళ్ళి “పొరుగు జంట వచ్చారు. వీళ్ళని వేగిరం పంపించే” అని వేణి చెవిలో గొణిగాడు. “పిలవని పేరంటం. వీళ్ళెందుకొచ్చారండీ?” అని విసుక్కున్నా నవ్వు లేని నవ్వు తెచ్చుకొని “వచ్చారా?” అంది.

ఎదురుగా కూర్చున్న ఆమెవేపు విశ్వనాథ్ కళ్ళప్పచెప్పి చూశాడు. ఏదీ రుద్దుకోకపోయినా, దిద్దుకోకపోయినా, ఆమె నాసి తరగలేదు. నిగ్గు తరగలేదు. అదురూ బెదురూ లేని చూపు. పూ- పూతలాంటి నగవు గుమ్మపాది చిగురులాంటి యౌవనం. వాసంత విలాసాన్నంతా తోడ్చుకుని వచ్చినట్లుంది. తొలిసారి ఆమె స్పష్టమైన జీరలేని గొంతు విన్నాడు. ఆహా దాని చూశాడు.

“మీ జంట గురించి మేం ఎంతో విన్నాం. మీలాంటి ఆదర్శమైన జంట ఈ వూళ్ళోనే లేరని చెప్పారు. మీరు ఫలానా విశ్వనాథ్‌గారి ఇంటి పొరుగున ఉన్నారా? వాళ్ళ గొప్ప మీకూ పాకుతుందంటారు. ఈరోజు మీ పెళ్ళి రోజని పార్వతి చెప్పింది. ఇలాగైనా మిమ్మల్ని కలుసుకునే అవకాశం కలుగుతుందని ఇలా రావడానికి సాహసించాం” అంటూ “పార్వతీ” అని కేకవేసింది. పార్వతి ఒక రంగు కాగితం చుట్టిన పెద్ద పాకెట్ తెచ్చింది.

“ఎన్నో ఇలాంటి పెళ్ళిరోజులు సంతోషంతో గడుపుతూ ఉండాలని ఆశిస్తూ” అంటూ ఆ పేకెట్ అందిచ్చింది.

అంతలో తన గురించి, పార్వతితో తన ప్రవర్తన గురించి ఏదైనా రాసిపెట్టలేదు కదా? వెళ్ళిపోయే ముందు ఆమె “మీ ఇల్లు ఒకసారి చూడనిస్తారా?” అని లేచింది. వేణి అతనితో మాట్లాడుతోంది.

అందుచేత విశ్వనాథే ఆమెవెంట వచ్చాడు. ఆ అమ్మాయికి అరమరికలు లేవు. అనుమానం అంతకన్నా లేనట్లుంది. వెంట వెంట వచ్చే వెళ్ళింది. ఒక గదిలో ఆగి విశ్వనాథ్ అన్నాడు:

“మీరున్న ఇల్లు చాలా కొత్తది.”

“ఇదేం పాత ఇల్లా? మీ జంట పాత కానంత కాలం ఇది కొత్త ఇల్లే” అంది నవ్వుతూ.

“మేం పాతపడలేదని మీకెలా చెప్పగలరు?”

“మీ ఇద్దరూ మాటా మాటా అనుకోవడం గానీ, కిందా మీదా పడేటట్లు కేకలు వేసుకోవడం గానీ, ఒకరి మీద ఒకరు విసురుకోవటం గానీ—ఇదేదీ లేకుండా ఎంత నెమ్మదిగా ఉంటారో? మీ రహస్యం చెప్తారా?”

విశ్వనాథ్ నడుస్తున్న వాడు మెట్ల దగ్గర ఆగిపోయాడు. పైనించి వెన్నెల పడుతోంది.

“ముందు మీ పేరు చెప్పండి” అన్నాడు.

“[illegible]రు కదా?”

“ఉహూం.”

“ఊర్వశి.”

“మధుమాసం మీ ఇంట నిత్యం ఎందుకుంటుందో ఇప్పుడు తెలుసుకున్నాను.”

“మా రహస్యం చెప్పండి అంటే, నా రహస్యం తెలుసుకున్నానంటున్నారేం?”

“అలాగే ఆవిడతో మాట్లాడుతూ ఉండండి. వింటూ ఉండండి. కిందా మీదా పడుతూ ఉండండి. అప్పుడే ఇద్దరూ కలుస్తారు. కదిలే మనసుల్లోనే పూహలు పొంగుతాయి. పొంగే పూహలే వసంతం. అందుకే మా బతుకు నిత్య వసంతం” అన్నాడు ఆవేశంతో.

ఆమె చిరునవ్వు వెన్నెల్లో కలిసిపోయింది. *